తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
12, జూలై, 2026

### గిరిజన బాలికల కళాశాలలో
## ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**అచ్చంపేట రూరల్, జూలై 11 (జనంసాక్షి):** నాగర్‌కర్నూలు జిల్లాలోని అచ్చంపేట గిరిజన బాలికల డిగ్రీ కళాశాల (ప్రైవేట్ అనుబంధం)లో 2026–27 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం డిగ్రీ ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణ తెలిపారు. ఈ నెల 16 వరకు విద్యార్థినులు తమ దరఖాస్తులను కళాశాలలో అందజేయాలని సూచించారు. కళాశాలలో బీఎస్సీ, బీకాం, బీఏ తదితర డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. అర్హత కలిగిన గిరిజన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాలకు 8333925372 నంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు.

## నేడు పటాన్చెరుకి మాజీ మంత్రి హరీష్ రావు రాక..

- భారీ స్థాయిలో ఏర్పాట్లు..
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, జూలై 11(జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ మరియు ఎస్ఐఆర్ లపై ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ శాసన సభ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ నుండి జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం 10:00 గంటల నుండి 12:30 గంటల వరకు అవగాహన సదస్సు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బీఎల్ఓలు, ఓటర్లకు ఉప తహసిల్దార్ కీలక ఆదేశం

- ఈ నెల12 వరకు 50శాతం ఎన్యుమరేషన్ పూర్తి చేయాల్సిందే



**న్యాల్‌కల్, జూలై 11, (జనంసాక్షి):** ఈ నెల12, ఆదివారం సాయంత్రం లోపు 50 శాతం ఎన్యుమ రేషన్ ఫారం (జుభీ)ను తప్పనిసరిగా పూర్తి చేయాలని బీఎల్ఓలు, ఓటర్లకు ఉప తహసిల్దార్, ఎన్నికల సహాయాధికారి రాజిరెడ్డి ఆదేశించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు శనివారం మండలంలోని ఖలీల్ పూర్, మిర్జాపూర్ (బి), మెటల్ కుంట, బసంతపూర్, మామిడిగి, తదితర గ్రామాల్లో కొనసాగుతున్న.."సర్ ప్రక్షాళన" కార్యక్రమాన్ని.. సిబ్బందితో కలిసి నేరుగా పరిశీలించారు. కొనసాగుతున్న సర్ ప్రక్షాళన కార్యక్రమాన్ని మరింతగా వేగవంతం చేయాలని స్థానిక నిర్వాహకాధికారులకు ఆదేశించారు. పూర్తిచేసిన పత్రాలను ఓటర్లు వెంటనే బీఎల్ఓ లకు అందజేయాలని, ఓటర్ల నుండి పత్రాలను స్వీకరించిన బిఎల్వోలు వెంటనే అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. నిర్దేశించిన గడువులోపు పత్రాలను సమర్పించకపోతే ఓటర్ల జాబితాలో ఓటు గల్లంతయ్యే అవకాశం లేకపోలేదని సూచించారు. ఇదివరకు ఫారాలు పొందని వారు వెంటనే ఆయా గ్రామాలకు చెందిన బీఎల్ఓ లకు సంప్రదించాలని ఓటర్లకు సూచించారు. కార్యక్రమంలో వయా గ్రామాలకు చెందిన అధికార సిబ్బంది సాయన్న, చేతక్, విష్ణు, అశోక్, రాము, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ సృష్టించిన కృత్రిమ కరవు

- కాళేశ్వరం మోటార్లు ఆన్ చేస్తే 80 వేల ఎకరాలకు సాగునీరు
- తిమ్మాయిపల్లిలో పెద్దమ్మ ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు



**నంగునూరు, జూలై 11 (జనంసాక్షి):** రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే సృష్టించిన "కృత్రిమ కరువు" అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. నంగునూర్ మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ దేవాలయ వార్షిక ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో గోదావరి నదిలో సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అవసరమైన కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లను ప్రభుత్వం కావాలనే ఆన్ చేయడం లేదని ఆరోపించారు. ఇది ప్రకృతి సృష్టించిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతాంగంపై పడిన భారమని అన్నారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం ఎలాంటి కరువు వచ్చినా రైతులకు సాగునీరు అందించడమేనని పేర్కొన్నారు. వెంటనే మోటార్లు ప్రారంభిస్తే రంగనాయకసాగర్ నిండి, సిద్దిపేట నియోజకవర్గంలోని సుమారు 70 నుంచి 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరం కూడా సాగులోకి రాలేదన్న కాంగ్రెస్ ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని, దానికి తిమ్మాయిపల్లి గ్రామమే ప్రత్యక్ష సాక్ష్యమని అన్నారు. ఒకప్పుడు తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో గంటల తరబడి ఎదురు చూసే గ్రామం నేడు కాళేశ్వరం జలాలతో పచ్చని పంటలతో కళకళలాడుతోందని చెప్పారు.

మిగతా 9లో..

## దివ్యాంగురాలి ఆవేదనను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్

- మూడు చక్రాల వాహనం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ
- సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆరా



**నాగర్‌కర్నూల్, జూలై 11 (జనంసాక్షి):** నాగర్‌కర్నూలు జిల్లా పెద్దకొత్త పల్లి మండలం చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు దేవమ్మ వినతిని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఎంతో శ్రద్ధగా ఆలకించి, ఆమె సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం అక్కడి ప్రజలను ఆకట్టుకుంది. శనివారం నాయినోనీ పల్లి మైసమ్మ దేవస్థానాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి సందర్శించిన జిల్లా కలెక్టర్, ఆలయ పరిసరాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవమ్మ తన దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఎక్కడికన్నా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని, ఒక మూడు చక్రాల మోటారు వాహనం లభిస్తే తన జీవితం ఎంతో సులభమవుతుందని ఆమె జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. దేవమ్మ మాటలను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమె వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆమెకు మూడు చక్రాల వాహనం మంజూరయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని దేవమ్మకు స్వయంగా హామీ ఇచ్చారు. అంతటితో ఆగకుండా, దేవమ్మకు దివ్యాంగుల పింఛన్ సక్రమంగా అందుతోందా? ప్రభుత్వం అమలుచేస్తున్న ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా? అనే అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ.పాటిల్ ఆమెను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించడం ప్రజాపాలనలో ముఖ్యమైన అంశమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలు, సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా జిల్లా యంత్రాంగం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ దేవమ్మ సమస్యను మానవీయ కోణంలో పరిశీలించి వెంటనే స్పందించిన తీరు అక్కడున్న ప్రజల ప్రశంసలతో ముంచెత్తారు.

## గత ఎన్నికల్లో మేము ఓటు వేశాం.. మా ఓటు ఉంది అని ధీమాతో ఉండవద్దు

- జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై11 (జనంసాక్షి):** గత ఎన్నికల్లో మేము ఓటు వేశాం.. మా ఓటు ఓటరు జాబితాలో ఉంది అని ధీమాతో ఎవ్వరూ ఉండవద్దని, తప్పకుండా ఎన్యూమరేషన్ పత్రం పూరించి ఇవ్వకపోతే ఓటరు జాబితాలో పేరు తొలగించబడుతుందని జిల్లా కలెక్టర్ ప్రియాంక హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ 130,131 పోలింగ్ కేంద్రాలు, బాపునగర్ 122,156 పోలింగ్ కేంద్రాల పరిధిలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పత్రాల పూరించే ప్రక్రియను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పట్టణంలో ఎన్యూ



మరేషన్ పత్రాలుపూరించే ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతోందని, బిఎల్‌వోలు పత్రాలు పూరించడంలో ఓటర్లకు సహకరించాలని ఆమె సూచించారు. ఎస్ ఐ ఆర్ అంటే కొత్తగా ఓటరు జాబితా తయారీ అని, ఇంతకు ముందు ఉన్న జాబితా పూర్తిగా రద్దు అయి కొత్త జాబితా వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమిషనర్ శంకర్, వార్డు కౌన్సిలర్లు కందేన్ పల్లి సత్యమ్మ, రాఘవేంద్ర, వార్డు ఆఫీసర్లు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వద్దు - ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారం తప్పనిసరిగా నింపాలి

**- ఓటర్లకు గడువు పొడిగించాలి, కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరుతున్నాం**

**- మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు**



**మెదక్ టౌన్, జూలై 11 (జనంసాక్షి):** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు హక్కు ప్రతి పౌరునికి అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు. దేశ భవిష్యత్తు ప్రజల ఓటు ద్వారానే నిర్ణయించబడుతుంది. అలాంటి ఓటు హక్కు విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వహించకూడదని మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్, 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు తన ఎన్యుమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని ఆయన కోరారు. ఫారం నింపకపోతే భవిష్యత్తులో ఓటరు జాబితాలో పేరు కొనసాగడంపై ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. ప్రస్తుతం బీఎల్ఓలు సేకరిస్తున్న వివరాలను ఎన్నికల సంఘం యాప్‌లో నమోదు చేసి పత్రాలను అప్‌లోడ్ చేయడానికి ఎక్కువ సమయం పడుతోందని, ఈ పరిస్థితుల్లో ప్రస్తుత గడువులోనే మొత్తం ప్రక్రియను పూర్తిచేయడం కష్టసాధ్యమని తెలిపారు. అందువల్ల మెదక్ పట్టణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి అర్హులైన ఓటరికి అవకాశం కల్పించేలా ఎస్ఐఆర్ కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం మరికొంత కాలం పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మెదక్ పట్టణంలోని ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని మామిళ్ల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. 5 వార్డులోని 134బూత్ అధికారి శైలజ ఆధ్వర్యంలో ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు మొత్తం 1143 ఓటర్లు ఉన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**- ఆరోగ్యకరమైన కుటుంబ నిర్మాణానికి ప్రజల్లో చైతన్యం అవసరం : మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**




**గుమ్మడిదల, జూలై 11 (జనంసాక్షి):** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు. గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC), మల్లారెడ్డి వైద్య కళాశాల జాతీయ సేవా పథకం (NSS) విద్యార్థులు, వైద్య సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టారు. గుమ్మడిదల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సమాజ అభివృద్ధికి ఆరోగ్యవంతమైన కుటుంబ వ్యవస్థ ఎంతో అవసరమని, వివాహాలను అనవసరంగా ఆలస్యం చేయడం, మానసిక ఒత్తిడి, జీవనశైలిలో మార్పులు, మత్తు పదార్థాల వినియోగం వంటి కారణాలతో సంతానోత్పత్తి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. అలాగే మహిళల్లో పీసీఓడీ (PCOD) వంటి ఆరోగ్య సమస్యలు కూడా సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తుకు ఆరోగ్యవంతమైన యువత అవసరమని, ప్రతి కుటుంబం ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తి మహేష్, సురభి కుమార్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, మల్లారెడ్డి వైద్య కళాశాల విద్యార్థులు డా.నోయెల్, హెచ్ఈఓ శ్రీనివాస్, సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, మంజుల, ఎంఎల్‌హెచ్‌పీలు భాగ్యలక్ష్మి, సభా ఆఫ్రీన్, ఏఎన్ఎంలు స్వరూప, వసంత, మణెమ్మ, హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియామకం

**- పార్టీ నాయకత్వానికి చంటి ప్రభు కృతజ్ఞతలు**



**సంగారెడ్డి, జూలై 11 (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంగారెడ్డి జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడిగా తనను నియమించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్, జిల్లా అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు జిల్లా నాయకత్వానికి, సీనియర్ నాయకులకు న్యాయవాది చంటి ప్రభు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పూర్తి అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. దళితుల సంక్షేమం, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు దళిత మోర్చాను మరింత బలోపేతం చేసి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆయన విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. దళితుల సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపట్టి వారి హక్కుల సాధనకు కృషి చేస్తామని చెప్పారు.దళితుల అభివృద్ధి, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, దళితుల సాధికారత, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని చంటి ప్రభు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు జగదీష్ పాటిల్, ముత్తిరెడ్డి నరసింహారెడ్డి, అశ్వంత్, ఎలయ్య, బొర్రా ప్రవీణ్ యాదవ్, సాయి తేజ, మన్నె రవీందర్, బస్వరాజ్ పాటిల్, ప్రవీణ్ ముదిరాజ్, కళాలి వినోద్ కుమార్ గౌడ్, సునీత ప్రవీణ్ రెడ్డి, భానుప్రసాద్, కార్తీక్ గౌడ్, రామాగౌడ్, సాయి, పతంగి సత్యనారాయణ, పుట్టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ ఆహ్వానం



**కోహీర్, జూలై 11(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల టౌన్ కాంగ్రెస్ పార్టీ, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులందరికీ నమస్కారం. కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మీ అందరికీ ఇదే మా ఆత్మీయ ఆహ్వానం. ఆదివారం రోజున సమయం ఉదయం 11:00 గంటలకు కవేలి ఎక్స్‌రోడ్, మీ సేవా సెంటర్ పక్కన, కోహీర్. ముఖ్య అతిథి శ్రీ రాంలింగా రెడ్డి (ఆత్మ కమిటీ చైర్మన్) – వీరు విచ్చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల (యువజన, మహిళా, NSUI) నాయకులు మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఎవరూ గైర్హాజరు కాకుండా, అందరూ తప్పనిసరిగా భారీ ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**పెద్ద శంకరంపేట, జూలై 11 (జనంసాక్షి):** శంకరంపేట పరిధిలోని ఉత్తులూర్ గ్రామ ఆప్తులు పల్లె సాయిలు కుమార్తె వివాహ వేడుకలు శంకరం పేట పట్టణంలోని బాయికడి పద్మయ్య ఫంక్షన్ హాల్ వేదికగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎమ్మెల్యేతో పాటు శంకరం పేట మండల ముఖ్య నాయకులు ఉత్తులూర్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కోహెడలో కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**- ఆసుపత్రిలో పండ్లు పంపిణి**



**కోహెడ, జూలై 11 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ కోహెడ మండల శాఖ అధ్యక్షులు జాలిగాం రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి టపాసులు పేల్చి అనంతరం స్థానిక ఆసుపత్రిలో పేషంట్లకు పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు ఖమ్మం వెంకటేశం, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో ఓటర్ జాబితా సవరణ పరిశీలన



**మెదక్ మున్సిపాలిటీ, జూలై 11, (జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని 1వ వార్డులో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ పరిశీలించారు. ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని జాబితాలో సరైన విధంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు భూపతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం



మెదక్ మండలం, జూలై 11 (జనం సాక్షి): పేరూరు గ్రామానికి చెందిన తిప్పపురం పోచమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి స్పందించారు. గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా శనివారం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోచమ్మ మృతిపట్ల పద్మా దేవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఆర్థిక సాయాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌండ్ల యాదగౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఏగొండ, మాజీ ఎంపీటీసీ యాదగిరి, పుట్టి భాగయ్య, వార్డు సభ్యుడు గడ్డమీద రాజు, అనిల్, రమణ, శేఖర్, సూప లచ్చయ్య బాధిత కుటుంబానికి అందజేశారు.

## మంజీరానదిలో దూకి మహిళా ఆత్మహత్య

**- చాల్కిలో చోటు చేసుకున్న ఘటన**



న్యాల్‌కల్, జూలై 11, (జనంసాక్షి): గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. మతిస్థిమితం కోల్పోయి ఓ వృద్ధ మహిళ మంజీరానదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన న్యాల్ కల్ మండలం, చాల్కి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబీకులు, హద్నూర్ ఎస్సై సుజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చాల్కి గ్రామానికి చెందిన వృద్ధురాలు ఫర్జాన్ బేగం (65) శుక్రవారం కుటుంబీకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వెళ్లి అదే రోజు సాయంత్రం గ్రామ సమీపంలోని మంజీరానదిలో దూకి ఆత్మహత్యకు పూనుకుంది. మృతురాలి కుటుంబీకులైన మహమ్మద్ సహజహోద్దీన్ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు మంజీరానదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న మృతురాలి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి విచారణ చేపదుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటితోనే పేదల కళ సాకారం



శివ్వంపేట, జూలై 11 (జనంసాక్షి): వాగ్దానం ఇవ్వడమే కాదు దానిని చిత్తశుద్ధితో అమలు చేసి పేద ప్రజల కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి అన్నారు. శనివారం శివంపేట మండలం గోమారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని స్థానిక పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి నర్సాపూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మాధవరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మా పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అల్లుడు వస్తే ఎక్కడ ఉంటాడు, బిడ్డ వస్తే యాడ ఉంటదని దంభికలు పలికిన మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు ఎక్కడ వున్నాడని ఆయన పేద్దేవా చేశారు. యువజన కాంగ్రెస్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త స్థానిక సర్పంచ్ హైమావతి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొలహాలంగా విద్యార్థి ఎన్నికలు

**- 112 ఓట్లతో రిషికేష్ విజయం**







శివ్వంపేట, జూలై 11 (జనంసాక్షి): శివ్వంపేట మండలం గోమారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం జరిగిన పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలలో విద్యార్థినీ, విద్యార్థులు 7 మంది పోటీ చేశారు. అయితే అందులో హెడ్ బాయ్ గా గోమారం గ్రామానికి చెందిన కామిని రిషికేష్ 112 ఓట్లతో తన సమీప అభ్యర్థి గోవర్ధన్ రెడ్డి పై 38 ఓట్ల మెజారిటీ తో గెలుపొందాడు. అదేవిధంగా హెడ్ గర్ల్ గా కమిలి జోష్నా 160 ఓట్లతో తన సమీప అభ్యర్థి ఈసారపు అక్షయ పై 93 ఓట్ల మెజారిటీ తో గెలుపొందడం జరిగింది. ఈ ఎన్నికల కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బుకింగ్ యాప్‌తో ముందస్తుగా ఎరువులు బుక్ చేసుకోండి

**- జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో 96,150 యూరియా బస్తాలు**
**- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్**

సంగారెడ్డి బ్యూరో, జూలై 11(జనంసాక్షి): రైతులకు యూరియా ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా ముందస్తుగా యూరియా బుక్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 96,150 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా అవసరమైన మేరకు యూరియా సరఫరా జరుగుతోందని చెప్పారు.

ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని ఎరువుల దుకాణంలో యూరియాను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్‌లో నమోదు చేసుకున్న రైతులు బుకింగ్ చేసిన 15 రోజులలోపు సంబంధిత విక్రయ కేంద్రానికి వెళ్లి యూరియా పొందవచ్చని వివరించారు.

**యూరియా బస్తాల నిల్వలు...**

జిల్లాలో పటాన్‌చెరు మండలంలో 13,093, నారాయణఖేడ్‌లో 13,068, రాయకోడ్‌లో 11,028, గుమ్మడిదలలో 6,394, మునిపల్లిలో 5,383, జహీరాబాద్‌లో 4,053, కొండాపూర్‌లో 3,758, కోహీర్‌లో 3,648, జోగిపేటలో 3,544, సదాశివపేటలో 3,271 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగతా మండలాల్లో 28,909 బస్తాలు ఉండగా, మొత్తం జిల్లాలో 96,150 బస్తాలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు.

అదనంగా మార్క్‌ఫెడ్ గోదాముల్లో 70,934 యూరియా బస్తాలు సిద్ధంగా ఉన్నాయని, అవసరాన్ని బట్టి వెంటనే విక్రయ కేంద్రాలకు తరలించి రైతులకు అందజేస్తామని తెలిపారు. యూరియా కొనుగోలు సమయంలో రైతులు కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎరువులతో పాటు ఇతర ఉత్పత్తులను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే అంగీకరించవద్దని, ప్రతి బస్తాకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, నిర్ణీత ధర కంటే ఎక్కువ వసూలు చేసినా లేదా ఇతర సమస్యలు ఎదురైనా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ కోరారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- జూలై 13న నులిపురుగుల నివారణ దినోత్సవం**
**- జిల్లాలో 4.06 లక్షల మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**
**- ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు సహకరించాలి**
**- డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి**



సంగారెడ్డి బ్యూరో, జూలై 11(జనంసాక్షి): జిల్లాలో జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లో ఆమె మాట్లాడుతూ... ఈనెల 13న జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ నులు పురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు. ఏదైనా కారణంతో ఆ రోజు ఆల్బెండజోల్ మాత్ర తీసుకోలేని పిల్లలకు జూలై 20న మాప్-అప్ డే సందర్భంగా మందు అందజేస్తామని తెలిపారు.

జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాల బాలికకు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 4,06,494 మంది పిల్లలకు మాత్రలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఇందుకోసం 1,696 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, 88 జూనియర్ కళాశాలలు, 1,504 అంగన్‌వాడీ కేంద్రాలు భాగస్వామ్యం కానున్నాయన్నారు. అలాగే 903 మంది ఆశా కార్యకర్తలు, 1,428 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు కార్యక్రమంలో సేవలందించనున్నారు.

వయస్సును బట్టి ఆల్బెండజోల్ మాత్రను ఇవ్వాలని సూచించారు. 1-2 సంవత్సరాల పిల్లలకు అర మాత్రను చూర్ణం చేసి నీటితో, 2--3 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని తెలిపారు. 3-19 సంవత్సరాల వారు ఒక నమిలే మాత్రను నీటితో తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల నివారణ వల్ల పిల్లల్లో రక్తహీనత తగ్గడం, పోషకాహార లోపం నివారణ, శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడటం, రోగనిరోధక శక్తి పెరగడం, చదువుపై ఏకాగ్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి పేర్కొన్నారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలిక తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర తీసుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ నాయకుల కుట్రను అడ్డుకుంటాం

**- 20 కోట్ల మున్సిపల్ ఆస్తిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదు**
**- మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



తూప్రాన్, జూలై 11(జనంసాక్షి): తూప్రాన్ నడిబొడ్డున గల పాత మున్సిపల్ కార్యాలయం భవనం కబ్జా కు కాంగ్రెస్ నాయకులు కుట్ర లేపారని వారి కుట్రను అడ్డుకుంటామని 20 కోట్ల ఆస్తి వదిలి ప్రసక్తి లేదని మాజీ ఎఫ్ డి సి చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. శనివారం తూప్రాన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 1972 నుండి తూప్రాన్ గ్రామ పంచాయతి భవనంగా, అనంతరం మున్సిపల్ కార్యాలయంగా ఉన్న ప్రభుత్వ భవనంను కాంగ్రెస్ నాయకులు తప్పుడు పత్రాలు సృష్టించి కాజేయాలనీ చూస్తున్నారని. గత మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన ఖాజామోహినుద్దీన్ మున్సిపల్ ఆస్తిని రికార్డుల నుండి తొలగించి తప్పుడు నివేదిక ఇచ్చి మున్సిపల్ ఆస్తిని కాంగ్రెస్ నాయకులకు అప్పనంగా ధారాదత్తం అయ్యేలా సహకరించారని, తప్పుడు నివేదికను అడ్డు పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు 20 కోట్ల విలువ గల ఆస్తిని హస్తగతం చేసుకోవడానికి మంత్రి అజారుద్దీన్ పిఏ సహకారం తో స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని , ఎన్ని కుట్రలు పన్నినా బిఆర్ఎస్ పార్టీ వదిలిపెట్ట దని, తప్పుడు పనులను అడ్డుకుని మున్సిపల్ ఆస్తిని కాపాడి తీరుతామని, వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ స్థలంలో మార్కెట్ ను నిర్మిస్తామని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థలాన్ని అప్పటి నాయకులు యజమానులు గ్రామ పంచాయతీకి ఇచ్చారని, అప్పటినుండి రికార్డుల్లో గ్రామపంచాయతీ స్థలంగా ఉందని కొందరు స్వార్థంతో కొట్టుకు వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లోనూ మున్సిపల్ సంబంధించిన స్థలం వదిలి పెట్టే ప్రసక్తి లేదని అన్నారు త్వరలో హైకోర్టులో పిటిషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశి రెడ్డి, కౌన్సిలర్ జైపాల్ రాథోడ్, సత్యలింగం,రాములు, ఆంజనేయులు గౌడ్, సత్తార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గడువులోగా ఫారాలు ఇవ్వకుంటే... మీ ఓటు గల్లంతే

**- ఉర్కొండ తహసిల్దార్ యూసుఫ్ అలీ**



**ఉర్కొండ, జూలై 11, (జనంసాక్షి);** ఓటు అత్యంత విలువైనదని ఎన్నికల సంఘం ఇచ్చిన గడువులోగా ఫారాలు పూర్తి చేసి ఇవ్వకపోతే మీ ఓటు గల్లంతయినట్లేనని ఉర్కొండ తహసిల్దార్ యూసుఫ్ అలీ స్పష్టం చేశారు. మండలంలోని పలు గ్రామా లలో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సంఘం ఇచ్చిన గడువు దగ్గర పడుతుండడంతో ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ యూసుఫ్ అలీ మాట్లాడుతూ మండలంలో మొత్తం 18,177 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 6,830 ఫారాలు మాత్రమే బిఎల్‌వోలకు అందాయనీ 37.57% డిజిటలైజేషన్ పూర్తయింది. ఇంకా 11,347 ఫారాలు పెండింగ్‌లో ఉన్నాయనీ, గడువు సమీపిస్తు న్నందున ఓటర్లు ఫారాలు పూర్తిచేసి వెంటనే బిఎల్‌ఓలకు అందజేయాలని తహసీల్దా ర్ కోరారు. ఫారాలు ఇవ్వని పక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని ఎమ్మా ర్వో యూసుఫ్ అలీ హెచ్చరించారు. గ్రామాలలో ఉండే ప్రజాప్రతినిధులు, గ్రామ యువకులు, స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక చొరవ తీసుకొని సర్ ఫారాలు నింపడంలో సహకరించాలని తెలిపారు.

# గురుజాలలో గుప్త నిధుల తవ్వకాలు

**- అడ్డుకున్న గ్రామస్తులు**



**కృష్ణ, జూలై 11 (జనంసాక్షి):** కృష్ణ మండలం గురుజాలలో గుప్తనిధుల కోసం శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపారు. సిద్ధి లింగేశ్వర మఠం పక్కన ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం కింద త్రవ్వకాలు జరిపారు. ఇది గమనించిన గ్రామస్తులు అక్కడికి చేరుకొని వారిని అడ్డుకున్నారు. గుప్త నిధుల కోసం వచ్చిన దుండగులు పారిపోయారు. ఇలాంటివి ఘటనలు మండలంలో పలు గ్రామాలలో జరుగుతున్నాయనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వీటి వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు పోలీసులు తీసుకోవాలనీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం బాధ్యత పోలీసు వ్యవస్థ మీద ఉందనీ అంటున్నారు. వీటికి ముఖ్య కారకులు ఎవరు వెనుక ఉన్నటువంటి వ్యక్తులు ఎవరు ఇలాంటి గుప్త నిధుల కోసం అర్ధరాత్రి గ్రామాలలో తవ్వకాలు జరుపుకున్న వారి పై ప్రత్యేక నిఘా ఉంచి అరికట్టాలని కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఆలేరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థుల ఎంపిక



**తెలకపల్లి, జూలై 10, (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో మండలం పరిధిలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నరహరి, ఫిజికల్ డైరెక్టర్ ఏ. బాలయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్-12 బాలికల విభాగంలో 7వ తరగతి విద్యార్థిని తగిలి తేజశ్రీ 300 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించగా, ఎం. నిక్షిత లాంగ్‌జంప్‌లో ఎంపికైందని, అండర్-14 బాలికల విభాగంలో బి. బిందుశ్రీ ట్రయాథ్లాన్ గ్రూప్-సి, టి. వైష్ణవి ట్రయాథ్లాన్ గ్రూప్-బి, కావ్య ట్రయాథ్లాన్ గ్రూప్-బి విభాగాల్లో రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. అండర్-14 బాలుర విభాగంలో 8వ తరగతి విద్యార్థి యు. లక్ష్మణ్ గ్రూప్-ఎలో ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు జూలై 12న పటాన్‌చెరులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ సర్పంచ్ తగిలి ఆనంద్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ అమృతమ్మ, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్య వైఖరి



**ధన్వాడ, జూలై 11 (జనంసాక్షి):** ధన్వాడ మండల కేంద్రంలోని 13వ వార్డులో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల కోసం తవ్విన గుంతను ఇప్పటికీ పూడ్చకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గుంత అలాగే ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంతను పూడ్చి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# ఓటరు జాబితా సవరణను సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ బ్యంగి రత్నమాల ఆనంద్‌కుమార్ పిలుపు**



**కల్వకుర్తి,జూలై 11,(జనంసాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బ్యంగి రత్నమాల ఆనంద్‌కుమార్ కోరారు. శనివారం పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలనుఆమె సందర్శించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పనుల పురోగతిని పరిశీలించారు. అర్హులైన ప్రతిఒక్కరూ తమపేర్ల నమో దు, సవరణలు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను గడువులోగా సమర్పించా లని సూచించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వానికి ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేంద్రస్థాయి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# ఓటరు వివరాల సవరణకు ముందుకు రావాలి

**- ఎస్ఐఆర్‌ను సద్వినియోగం చేసుకోవాలని**
**- 21వ వార్డు కౌన్సిలర్ చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి పిలుపు**



**కల్వకుర్తి,జూలై 11,(జనంసాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మున్సిపాలిటీ ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని 21వ వార్డు కౌన్సిలర్ చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి కోరారు. శని వారం పట్టణంలోని 21వ వార్డులో నిర్వహిస్తున్న ఎస్ఐ ఆర్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు తమ పేరు నమో దు, చిరునామా మార్పు, ఇతర వివరాల సవరణను గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి,దామోదర్ గౌడ్,చిత్తారి శ్రీనివాసులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు దరఖాస్తుల సేకరణలో అందరూ భాగస్వాములు కావాలి

**- రాజకీయ పార్టీల నాయకులు,గ్రామస్థుల ద సహకారంతో 100 శాతం లక్ష్యం చేరుకోవాలి : కల్వకుర్తి తహశీల్దార్**



**కల్వకుర్తి,జూలై 11,(జనంసాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు దరఖాస్తుల సేకరణను వేగవంతం చేయాలని కల్వకుర్తి తహశీల్దార్ పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ గ్రామాల్లోని బూత్ స్థాయి ప్రతినిధులతో కలిసి దరఖాస్తులను సేకరించి సంబంధిత ఎన్నికల సిబ్బందికి అందజేయాలని కోరారు.గ్రామాల్లో చురుకుగా ఉన్న యువకులు, గ్రామస్థాయి నాయకుల సహకారాన్ని తీసుకుని ప్రతి అర్హ ఓటరికి దరఖాస్తు సమర్పణపై అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తు ఇవ్వకపోతే ఓటరు జాబితాలో పేరు కొనసాగడంపై ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని గ్రామాల్లో డప్పు చాటింపు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ రోజు, రేపు సెలవులు కావడంతో ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బం ది గ్రామాల్లోనే అందుబాటులో ఉంటారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి గ్రామంలో దరఖాస్తుల సేకరణను శాతం వంద పూర్తి చేసేలా అన్ని రాజకీయ పార్టీల నాయ కులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు సహకరించాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# విషాద వేళ అండగా సర్పంచ్ స్వప్న భాస్కర్

**- మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం, మానవత్వం చాటిన ప్రజాప్రతినిధి**



**గోపాలపేట, జూలై 11 (జనంసాక్షి):** గోపాలపేట మండలం మందడి గ్రామానికి చెందిన తిరుమలయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెంద డంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ స్పందించి, బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న భాస్కర్ మాట్లాడుతూ, కష్టసమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ప్రజాప్రతినిధి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వాములమై సేవలు కొనసాగిస్తామని తెలిపారు. సర్పంచ్ చేసిన ఈ ఆర్థిక సాయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమె సేవాభావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలరాజ్, ఎంపీటీసీ కాశీనాథ్, మన్యం నాయక్, రాజు, చంద్రు, బాలయ్య, చిన్న వెంకటయ్యతో పాటు గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సహోద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన విజిలెన్స్ కానిస్టేబుళ్లు



**తెలకపల్లి జూలై 11, (జనంసాక్షి):** టి.జి.ఎస్.ఆర్.టి.సి. బిడబ్ల్యూఎస్ /ఎమ్.విభాగంలో విజిలెన్స్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన వట్టేపు జగన్ కుమార్ అకాల మరణం పట్ల సహోద్యో గులు తీవ్ర సంతాపం శనివారం తెలి పారు. ఆయన కుటుంబానికి అండగా నిలుస్తూ 80 మంది విజిలెన్స్ కానిస్టేబుళ్లు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.45 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దివంగత జగన్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బి డబ్ల్యూఎస్/ ఎమ్ఐ జేఏసీ కమిటీ సభ్యులు ఆర్. నరేష్, ఎస్. ఉదయ్ కుమార్, ఎం. సందీప్ కుమార్, ఎ. ప్రసాద్, ఎండీ. సమీర్, ఎండీ. మీరా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

## జర్నలిస్టు డిమాండ్లను పరిష్కరించాలి



**పెబ్బేరు, జూలై 11 (జనంసాక్షి):** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13 న వనపర్తి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేపడుతున్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమం జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బుస్సా.రమేష్ ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టు అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డు, మంజూరు చేయాలన్నారు. గతం లో ఇచ్చినట్లు రైల్వే పాస్, పునరుద్ధరించాలని, జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# STU రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పోకల సతీష్‌కు ఘన సన్మానం



**ఉప్పునుంతల, జూలై 11(జనంసాక్షి):** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన శ్రీ పోకల సతీష్‌ను శనివారం ఉప్పునుంతల పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో ఉపాధ్యాయులు పోకల సతీష్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రతిష్ఠాత్మకమైన ౹ుఖ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్ష పదవికి పోకల సతీష్ ఎన్నిక కావడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యా వ్యవస్థ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా సేవలందించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం కలిసి పోకల సతీష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నీల శ్రీధర్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, శ్రీనివాసులు, మల్లారెడ్డి, లక్ష్మణ్, గోపి, రాజవర్ధన్ రెడ్డి, శ్యామల గౌరి, బిల్కిస్, కవిత, శ్రీలత తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగ అంశాలపై ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశం



**ఉప్పునుంతల, జూలై 11(జనంసాక్షి):** ఉప్పునుంతల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో విద్యార్థుల నమోదు పెంపు, నాణ్యమైన మధ్యాహ్న భోజన నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రగతి నమోదు, ఉపాధ్యాయుల హాజరు, సమయపాలన, పాఠశాలలకు కేటాయించిన నిధుల సక్రమ వినియోగం, పాఠశాల ప్రాంగణాల పరిశుభ్రత, ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతమైన అమలు తదితర విద్యారంగ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల అభ్యాస ప్రగతిపై నిరంతరం దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను మరింత పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటరు సవరణలో ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి



**రాజాపూర్, జులై 11(జనంసాక్షీ):** మండల పరిధిలోని కుచ్చుర్ కల్ గ్రామంలో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో తహసీల్దార్ రాధాకృష్ణ పాల్గొని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుల ఎన్యూమరేషన్ ఫాం ఎలా పూర్తి చేయాలో సూచించారు. అనంతరం మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో అందరు పాల్గొని ఓటరు జాబితా యందు పేరు నమోదు చేసుకోవాలని, ఎన్యూమరేషన్ ఫామ్స్ తీసుకున్న వారు తప్పనిసరిగా మీ మీ గ్రామాలలో గల బీఎల్ఓలకు మీ ఎన్యూమరేషన్ ఫామ్స్ ఇచ్చి మీ ఓటు నమోదు చేసుకోవాలి లేని యెడల ఓటరు జాబితా యందు పేరు నమోదు కాదని తెలిపారు.

# పేద కుటుంబాల జీవితాల్లో వెలుగుల్నింపే సూర్యుడు సుంకిరెడ్డి

**- సేవే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్యే అడుగులు**

**- విద్య,ఉపాధి, వైద్యం.. ప్రతి రంగంలోనూ అండగా నిలుస్తున్న ప్రజానేత**



**కల్వకుర్తి,జూలై11,(జనంసాక్షి):** సమాజంలో వెనుకబడిన వర్గాలకు చేయూతనిస్తూ,పేద కుటుంబాల జీవితాల్లో ఆశాకిరణంగా నిలుస్తున్న నాయకుడిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేరు ప్రత్యేక గుర్తింపు పొందుతోంది.ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ విద్య,ఉపాధి,వైద్యం, సామాజిక సేవల రంగాల్లో ఆయన చేపడుతున్న కార్యక్రమాలు వేలాది కుటుంబాలకు భరోసానిస్తున్నాయి. ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్‌గా గ్రామీణ యువతకు ఉచితంగా పోలీసు ఎస్ఐ, కానిస్టేబుల్,ఇతర పోటీ పరీక్షల శిక్షణ అందించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు మార్గం చూపుతున్నారు. శిక్షణతో పాటు అధ్యయన సామగ్రి, నిపుణుల మార్గదర్శకత్వం,శారీరక దారుఢ్య సాధనకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ నిరుద్యోగ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. అవసరంలో ఉన్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహకారం, ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు చేపడుతూ మానవతా దృక్పథాన్ని చాటుతున్నారు.ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేయడం ఆయన సేవా విధానానికి నిదర్శనంగా నిలుస్తోంది.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యువత పాత్ర కీలకమనే భావనతో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఉద్యోగాల సాధనతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందనే లక్ష్యంతో నిరంతరం సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలను స్థానికులు ప్రశంసిస్తున్నారు. పేదల కష్టాల్లో అండగా నిలుస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపే నాయకుడిగా ఆయన ప్రజల మన్ననలు పొందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి ప్రతి ఇంటికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని ఆయన సన్నిహితులు తెలిపారు.

# జక్లేర్ పిఎంశ్రీ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్, డైనింగ్ హాల్, ఆర్వో ప్లాంట్ ప్రారంభం







**మక్తల్, జూలై 11 (జనంసాక్షి):** మక్తల్ మండలంలోని జక్లేర్ పిఎంశ్రీ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నిర్మల బాయ్, నారాయణపేట జిల్లా సీఎంవో రాజేంద్ర కుమార్, మక్తల్ ఎంఈఓ అమీరుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్, డైనింగ్ హాల్, ఆర్వో వాటర్ ప్లాంట్లను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. పాఠశాలలో దీర్ఘకాలంగా అసంపూర్తిగా నిలిచిపోయిన డైనింగ్ హాల్ నిర్మాణాన్ని గ్రామస్తుల ఆర్థిక సహకారంతో సంపూర్ణంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం విశేషం. అదేవిధంగా గతంలో పాఠశాలకు విరాళంగా అందిన ఆర్వో ప్లాంట్‌ను నిధుల కొరత వల్ల ఇన్స్టాల్ చేయకుండా ఉంచగా, ఇప్పుడు దానిని విజయవంతంగా ఇన్స్టాల్ చేయించి విద్యార్థులందరికీ స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. పాఠశాలలో గదుల కొరత వేధిస్తున్నప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించి అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ల్యాబ్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన అత్యాధునిక సామాగ్రిని విద్యార్థులు వినియోగించుకునేలా ఉపాధ్యాయులు దీనిని తీర్చిదిద్దారు. ఈ ల్యాబ్ ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ల్యాబ్‌లోని 3డి ప్రింటింగ్ టెక్నాలజీని ఉపయోగించి సర్పంచ్, డీఈఓ నారాయణపేట పేర్లతో కీ చైన్‌లను స్వయంగా తయారు చేసి అతిథులకు బహుకరించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సీడ్ బాల్స్‌ను ఉపయోగించి పాఠశాల ఆవరణలో ముఖ్య అతిథులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిర్మల బాయ్, జిల్లా సీఎమ్ఓ రాజేంద్ర కుమార్, ఎంఈఓ అమీరుద్దిన్, యాదయ్య శెట్టి, గ్రామ పెద్దలు మాధవరావు, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జన జాగరణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**మల్దకల్, జులై 11 (జనంసాక్షి):** సీపీఎస్ ఉద్యోగులు,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం,పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు కోసం చేపట్టనున్న జనజాగరణ యాత్ర పోస్టర్ను జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు,మల్దకల్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం మల్దకల్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయుల సమావేశంలో కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జన జాగరణ యాత్ర జూలై 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రారంభమై,జూలై 17న జోగులాంబ గద్వాల్ జిల్లాకు చేరుకుని,జూలై 30న యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగుస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరంగల్ వేదికగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఆ ఎన్నికల హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జన జాగరణ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జూలై 17న మధ్యాహ్నం 2 గంటలకు గద్వాల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే యాత్రలో సీపీఎస్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సురేష్,అమరవాయిస్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ నరేష్,ఎస్టీయు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,సీపీఎస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయులు,సిపిఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి,తపస్ మండల ప్రెసిడెంట్ మల్లేష్,ఎస్జిటియు మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, జాకీరు, విక్టోరియా, హరిప్రియ,లలితతో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం : అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ

**- ఎన్యూమరేషన్ ఫారాలు గడువులోగా సమర్పించాలి**

**జడ్చర్ల, జూలై 11 (జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ –2026 లో భాగంగా, ఓటరు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని రెవెన్యూ అదనపు కలెక్టర్ మరియు ఈఆర్ఓ జె.ఎల్.బి.హరిప్రియ హెచ్చరించారు. శనివారం జడ్చర్ల మండలంలోని కొత్తతండా గ్రామం, పోలింగ్ స్టేషన్ నం.154లో జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు పూర్తి వివరాలతో నింపి, ఈ నెల 24వ తేదీలోపు తప్పనిసరిగా బూత్ లెవల్ అధికారులకు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి అందజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను సరిగ్గా నమోదు చేస్తేనే డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుందని, తద్వారా ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లకుండా ఉంటుందని ఆమె



పేర్కొన్నారు. గడువులోగా ఫారాలు సమర్పించని వారు ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశం కోల్పోయి, ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఫారాల స్వీకరణలో చొరవ చూపి డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జడ్చర్ల ఏఈఆర్ఓ, తహసీల్దార్ నర్సింగ రావు, బీఎల్ఓ సూపర్వైజర్, గ్రామ సర్పంచ్, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూములకు భరోసా

**- రైతులు భూ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దార్ జయరాములు**

**కొత్తపల్లి, జూలై 11(జనంసాక్షి):** కొడంగల్ నియోజకవర్గంలో కొత్తపల్లి మండలంలోని భూనెడ్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన భూ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని, తాసిల్దార్ జయరాములు, సర్వేయర్ మునేందర్ నాయక్, బూనేడు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జయ రాములు మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలోని భూనేడు గ్రామం లో ఉన్న అన్ని సర్వే నెంబర్లను ఉచితంగా భూ సర్వే పూర్తి చేసిన అనంతరం సర్వే మ్యాపులు, డిజిటల్ రికార్డులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ సర్వే ద్వారా భూములు కోల్పోతామనే ప్రచారం నిజం కాదని, పట్టా పాసుబుక్కులో నమోదైన వివరాలను భూమిపై ఉన్న వాస్తవ పరిస్థితులతో సరిపోల్చి ఖచ్చితమైన రికార్డులను సిద్ధం చేయడమే ఈ సర్వే యొక్క ఉద్దేశమని వివరించారు. దీనికి ప్రతి రైతు సహకరించాలని కోరారు. ప్రతి ఓటరు సారు పారాలను తప్పులు లేకుండా సరైన విధంగా పూర్తి చేసి బిఎల్ఓలకు గడువులోగా



ఇవ్వాలని కోరారు. అదేవిధంగా సర్వేయర్ మునీందర్ నాయక్ మాట్లాడుతూ బూనేడు గ్రామంలో భూముల హద్దులపై స్పష్టత తీసుకురావడం, పాత రికార్డుల్లోని లోపాలను సరిదిద్దడం, భూ నివాదాలను తగ్గించడం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ను భూనేడు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇనిస్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ పుష్ప శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల మహిందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బొంబాయి వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు గణన ఫారాలు తప్పనిసరిగా సమర్పించాలి : తహసీల్దార్ విజయ్‌కుమార్

**తెలకపల్లి, జూలై 10, (జనంసాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మేజర్ గ్రామపంచాయతీలోని పోలింగ్ కేంద్రాలు 183, 184, 185, 186, 187, 188లను స్థానిక తహసీల్దార్ విజయ్ కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు గణన ఫారాన్ని తప్పనిసరిగా నింపి సంబంధిత బీఎల్ఓ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. గడువు చాలా తక్కువగా ఉన్నందున నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నమోదు పూర్తి చేసుకోవాలని, లేకపోతే ఓటరు జాబితా నుంచి పేరు



తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.

## ప్రతి పాఠశాలలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేయాలి : ఎంఈఓ జి.సురేష్

**మల్దకల్, జులై 11 (జనంసాక్షి):** జాతీయ నులిపురుగుల దినోత్సవ నిర్వహణ,విద్యార్థుల నమోదు,ఆన్‌లైన్ డేటాపై ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి జి.సురేష్ అధ్యక్షతన శనివారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత, ప్రాథమికొన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఎఫ్ఆర్ఎస్ సంబంధిత అంశాలు, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, ఆన్‌లైన్ డేటా నమోదు, నవీకరణ,ధృవీకరణ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ



సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని, విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ డేటాను ఎలాంటి పొరపాట్లు లేకుండా సకాలంలో నవీకరించాలని సూచించారు. ఎన్‌డిడి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్, అమరవాయి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్,జి హెచ్ ఎమ్ ఓబులేష్, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూనిఫామ్స్ స్టిచ్చింగ్ ను వేగంగా పూర్తి చేయాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూలై11(జనంసాక్షి):** యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐదవ వార్డు బాపు నగర్ కమ్యూనిటీ భవనంలో ఆదర్శ మహిళా శక్తి పట్టణ మహిళా సమాఖ్య సభ్యులు నిర్వహిస్తున్న స్కూల్ యూనిఫామ్స్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. జిల్లాలోని మక్తల్, నారాయణ పేట, కోస్గి పట్టణంలోని కస్తూర్బా, గురుకుల, మైనార్టీ గురుకుల పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ లను పట్టణ మహిళా సమాఖ్య సభ్యులు కుడుతున్నారు. కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ యూనిఫామ్స్ ను తొందరగా కుట్టి ఆయా పాఠశాలలకు పంపించాలని మహిళా సమాఖ్య సభ్యులను ఆదేశించారు.

## శ్రీనివాస కాలనీలో మట్టి రోడ్డు పనులు ఏర్పాటు

**తెలకపల్లి, జూలై 11(జనంసాక్షి):** మండల కేంద్రంలోని 13వ వార్డు శ్రీనివాస కాలనీలో వర్షాకాలంలో రాక పోకలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో సర్పంచ్ కొమ్ము శేఖర్, ఉప సర్పంచ్ వారణాసి శ్రీను, వార్డు సభ్యుడు సొంటె మల్లేష్ ఆధ్వర్యంలో టిప్పర్ల సహాయంతో మట్టి రోడ్డుపనులు ఏర్పాటు చేసినట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో సరైన రహదారి లేకపోవడంతో గత కొంతకాలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ పనులు చేపట్టినట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పసుపుల శ్రీనివాసులు, భోగరాజు మధు, అప్పల అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్‌ను పకడ్బందీగా చేపట్టాలి



**ఇటిక్యాల, జూలై11(జనంసాక్షి):** సర్ ప్రక్రియను ప్రకటబంధిక చేపట్టాలని ఇటిక్యాల తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి ఎన్యూమరేటర్లకు సూచించారు. శనివారం మండలంలోని ఉదండాపురం,వావిలాల, మునగాల గ్రామాలలో చేపడుతున్న సర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎన్నుమరేషన్ సమయం దగ్గర పడుతుందని, ఎన్నుమరేషన్ ఫారాలను ఆన్లైన్లో నమోదు చేయడంలో వేగవంతం చేయాలని ఆదేశించారు. బిఎల్వోలు వాస్తవాలను గుర్తించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఓటర్లకు ఇలాంటి ఇబ్బంది లేకుండా ఎన్నుమరేషన్ ఫారంలో తప్పులు లేకుండా పూర్తిచేయాలని బిఎల్ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల జిపిఓలు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం

**కొత్తపల్లి, జూలై 11 (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి పేదోడికి బాసటగా నిలవాలని ఆకాంక్షించి నేడు అనారోగ్యంతో ఇబ్బంది పడిన కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయాన్ని సహాయాన్ని అందిస్తుంది. దానిలో భాగంగానే కొత్తపల్లి గ్రామానికి చెందిన సురేష్ యాదవ్‌కి ముఖ్య



మంత్రి సహాయనిధి కింద 1,00,000 రూపాయిలు మంజూరు చేసిన చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మున్నూరు చెన్నయ్య, గ్రామ అధ్యక్షులు పార్థివ గౌడ్, నీలరెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీను, కిష్టరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఫారమ్స్ ఫిల్ గూర్చి అవగాహన

**కొత్తపల్లి జూలై 11 (జనంసాక్షి):** భూనీడు గ్రామంలో ఎస్ఐఆర్ ఓటర్ కార్డ్స్ యొక్క ఫార్మ్ఫిల్ చేయుట గురించి అవగాహన కల్పించిన కొత్తపల్లి ఎంఆర్ఓ జయరాములు మండల ఆఫీస్ బృందం మరియు గ్రామ అభివృద్ధి గురుంచి మాట్లాడిన కొత్తపల్లె



మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ మహీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై
# మండల తహసీల్దార్ బి.అశోక్ ఆకస్మిక తనిఖీలు




**కొండాపూర్, జూలై 11 (జనంసాక్షి):** ప్రత్యేక సవరణ సమగ్ర ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా మండల తహసీల్దార్ శనివారం సీహెచ్ కోనాపూర్ గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, బూత్ స్థాయి అధికారుల బిఎల్ఓ ల పనితీరు, ఇంటింటి సర్వే పురోగతిని పరిశీలించారు. అనంతరం పీఎస్ నెం. 220 గరకుర్తి, పీఎస్ నెం. 158 గిర్మాపూర్, పీఎస్ నెం. 248 మాచేపల్లి పోలింగ్ స్టేషన్లను సందర్శించి ప్రత్యేక ప్రత్యేక సవరణ సమగ్ర కార్యక్రమం అమలును పరిశీలించారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, వివరాల సవరణ వంటి అంశాలను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా అధికారులు విధులు నిర్వహించాలని మండల తహసీల్దార్ ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండలంలో
# బండి సంజయ్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

**ధన్వాడ, జూలై 11 (జనంసాక్షి):** భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం ధన్వాడ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సందించాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఉదయభాను, ఓబిసి మోర్చా నారాయణపేట జిల్లా అధ్యక్షులు మకం సురేందర్, హిందూ వాహిని రాష్ట్ర నాయకులు సుదర్శన్ గౌడ్, బీజేపీ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, కథలప్ప, బీజేవైఎం ధన్వాడ మండల అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, చక్రి, జగదీష్, బాలు, రవి కుమార్ గౌడ్ సంద రవి, లక్ష్మి నారాయణ, నిరతి, ఆకాష్, అరవింద్ తదితరులు పాల్గొని బండి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# చేర్యాల తహసీల్దార్‌గా శ్రీవాస్య సందీప్..!



**చేర్యాల, జూలై 11(జనంసాక్షి):** చేర్యాల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కొర్ర దిలీప్ నాయక్ ఇటీవల ఏసీబీ కి పట్టుబడ్డ విషయం తెలిసిందే.. ఆయనను అదుపులోకి తీసుకోగా తహసిల్దార్ కార్యాలయంలో సేవలు స్తంభించడంతో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల స్పందించి పూర్తిస్థాయి తహసీల్దార్ ను నియమించేంతవరకు మిరుదొడ్డి మండల నాయబ్ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీవాస్య సందీప్ కు చేర్యాల ఇంచార్జి తహసీల్దార్ గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సిద్దిపేట కలెక్టర్ కే. హైమావతి ఉత్తర్వులు జారీ చేశారు. వారు సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

# మక్తల్ నియోజకవర్గానికి రూ.320 కోట్లతో హ్యామ్ రోడ్లు

**- 13న పైలాన్ ఆవిష్కరించి పనులు ప్రారంభించనున్న మంత్రులు**




**మక్తల్, జూలై 11 (జనంసాక్షి):** మక్తల్ నియోజకవర్గానికి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో హ్యామ్ రోడ్ల అభివృద్ధి పనుల కోసం రూ.320 కోట్ల నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ నెల 13న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, డాక్టర్ వాకిటి శ్రీహరి పైలాన్ ఆవిష్కరించి పనులకు శ్రీకారం చుడతారని తెలిపారు. పైలాన్ ఏర్పాటు పనులను పరిశీలించిన అనంతరం కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాగనూరు మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి, వాకిటి హనుమంతు మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గానికి ఏకంగా 320 కోట్లను హ్యామ్ రోడ్ల కింద మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరు చేయించారని తెలిపారు.

ఇందులో మక్తల్ - నారాయణపేట ఫోర్ లైన్ రోడ్డు కు 237.71 కోట్లు, మరికల్ - మినాస్ పూర్ - లింగంపల్లి రోడ్డు కు 49.57 కోట్లు, ఆత్మకూరు - మరికల్ రోడ్డు కు 22.47 కోట్లు, మాగనూరు మండలం నల్లగట్టు- హిందూపూర్ రోడ్డుకు 10.49 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు.

సోమవారం ఉదయం 9.30 గంటలకు మక్తల్ పట్టణంలోని గురుకుల సమీపంలో నారాయణపేట రోడ్డుకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు మరియు వాకిటి శ్రీహరి పైలాన్ ఆవిష్కరించి, పనులు ప్రారంభిస్తారని అనంతరం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

నారాయణపేట రోడ్డు దశాబ్దాల తరబడి అధ్వాన్నంగా తయారైందని, గత ప్రభుత్వంలో ప్రజలు ఎంత మొత్తుకున్నా పాలకులు పట్టించు కోలేదని, మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకుని, డబుల్ లైన్ రోడ్డు ను దూరదృష్టితో ఫోర్‌లైన్ రోడ్డుగా మార్చి, 237 కోట్ల నిధులు తీసుకువచ్చారని అన్నారు. మక్తల్ నుంచి సింగారం గేట్ వరకు మధ్యలో డివైడర్ ఏర్పాటుతో మొక్కలు నాటి, దారి పొడవునా లైట్లతో అత్యాధునిక స్థాయిలో కేవలం 8 నెలల్లో పూర్తిచేసేలా పనులు సాగుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఇద్దరు ఎమ్మెల్యేలు రహదారి గుండా ప్రయాణించినా నారాయణపేట రహదారి బాగు చేయలేదని, మంత్రి వాకిటి శ్రీహరి దూర దృష్టి తో 25 ఏళ్ల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫోర్‌లైన్ రోడ్డుకు శ్రీకారం చుట్టి, 8 నెలల్లో పూర్తిచేసి చూపిస్తారని అన్నారు. వేల కోట్లు తీసుకువచ్చి, నియోజకవర్గం ను మంత్రి వాకిటి శ్రీహరి గారు అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలు అండగా నిలిచి, పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నారాయణ, శంకర్, కర్రెమ్ అంజప్ప, బహదూర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల సమావేశం

**- విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి**



**నాగర్‌కర్నూల్, జూలై 11 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్లో బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని విద్యాహక్కు చట్టం ఏర్పడి 15 సంవత్సరాలు దాటిన నేటికీ అమలుకు నోచుకోవడం లేదని వాపోయారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతుల మధ్య సతమతమవుతున్నారని వాపోయారు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాలకు నూతన భవనాలు నిర్మించాలని, తక్కువ విద్యార్థులు ఉన్నారనే కారణం చేత పాఠశాలలను మూసివేయరాదని వసతులు మెరుగుపరిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాల్సిందేనని లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ,యూఎస్ఎఫ్ఐ నాయకులు సయ్యద్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు మహేష్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు అనిల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెంకటరెడ్డి, మద్దెలబండ సాయిబాబు, రామ్ చందర్, వెంకటేష్, బన్ని, జగదీష్, రాము, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతుల ఖాతాలో 9000 కోట్ల రైతు భరోసా నిధులు జమ**
**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**
**- మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్విరాజ్**



**సదాశివపేట, జూలై 11, (జనంసాక్షి):** అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 9000 కోట్ల రైతు భరోసా నిధులు రైతు ఖాతాలో జమ చేసి మాట నిలబెట్టుకుందని తెలంగాణ మాజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృధ్వీరాజ పేర్కొన్నారు. శనివారం రైతులకు రైతు భరోసా నిధులు రైతు ఖాజాలో జమ చేసిన సందర్భంగా సదాశివపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పృధ్వీరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్ని కల హామీ మేరకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు.

పంట వేసిన ప్రతి యొక్క రైతులకు ఎకరాకు రూ.6 వేల చొప్పున తెలంగాణా రాష్ట్రము లోని రైతు లకు వారి బ్యాంకు ఖాతా లో వేయడం జరిగిందన్నారు. 9 రోజుల్లో రూ.9000 ల కోట్లు ఖాతాలో వేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు.

ఈ కార్యక్రమం రైతు నాయకులు వెంకట్ రావు, రాంరెడ్డి, నారాయణ్ రెడ్డీ, సంగమేశ్వర్, జాలిల్, రాంరెడ్డి, కుమార్, కుర్షిడ్, అమృత్ రావు ,గోపాల్, యేసయ్య, జామిల్, మహేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ
# మండల మైనార్టీ నాయకుడికి పితృవియోగం



**చేర్యాల, జులై 11(జనంసాక్షి):** ఆకునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సీనియర్ నాయకులు ఆకునూరు గ్రామ 7వ వార్డు మెంబర్ ఎండి హైమద్ తండ్రి గోరేమియా (90) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం గోరేమియా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంజే మల్లేశం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పూర్మ ఆగంరెడ్డి, పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, జిల్లా స్పోర్ట్స్ పర్సన్ కాటం సంజీవయ్య, కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూమని బాలరాజు, చింతల మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు , మాజీ సర్పంచులు కొరెడ్ల మాధవ రెడ్డి, వెలగల రఘువీర్, తాటికొండ వేణుగోపాల్ ,రణం శ్రీకాంత్, బోయిని రాజు,పెంటపర్తి మల్లారెడ్డి, లింగంపల్లి సురేష్, పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

**- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**



**చేర్యాల, జూలై 11 (జనంసాక్షి):** చేర్యాల బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ దవఖానాలో పేషెంట్లకు పండ్లు ,బ్రెడ్లు పంపిణీ చేసిన అనంతరం పార్టీ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ బాల నరసయ్య, వైస్ చైర్ పర్సన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్‌లు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు చేస్తున్న సేవ అభినందనీయమని అని, ఎమ్మెల్యేగా మన ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించడం మన అదృష్టం. ఎంఎల్ఏ తన సొంత నీలిమ హాస్పిటల్, కాలేజీల ద్వారా మన ప్రాంత ప్రజలకు ఆరోగ్యపరంగా, విద్యాపరంగా చేస్తున్న సేవలకు దేవుడు వారికి మనోబలాన్ని కలిగించి వారికి పూర్తి ఆయురారోగ్యాలు కల్పించి రాబోయే కాలంలో వారే ఎమ్మెల్యే ఉండాలని దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మ సుప్రజ రాజీవ్ రెడ్డి, వీరబత్తిని సదానందం, ఎండి ఇజాజ్( బబుల్), బుధాది సురేష్, కమలాపురం గీతాంజలి, కోఆప్షన్ సభ్యులు బి రెడ్డి మేరీలమ్మ ఇన్నరెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పూర్మ వెంకట్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, పట్టణ జెయింట్ సెక్రటరీ బురగోని తిరుపతి గౌడ్, నాయకులు ఎర్రోళ్ల రామచంద్రం, పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్, మానస గౌడ్, కాసెట్టి భాగ్యయ్య, తోడేంగల రాజేష్, ఆవుశర్ల కిష్టయ్య, రామగళ్ళ బాబు, భూమిగారి శ్రీరామ్, ఆవుశర్ల కిషోర్ కిషోర్, పచ్చిమడ్ల బాచి గౌడు, ఉట్లపల్లి బాబు, బండి నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర ఆసుపత్రి ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి భారీ స్పందన

**- మెడికోవర్ హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత టెస్టులు**



**చేర్యాల, జూలై 11(జనంసాక్షి):** మండల కేంద్రంలోని అక్షర ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి భారీ స్పందన లభించింది. మెడికోవర్ హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత టెస్టులు ఉచిత మెగా ఆరోగ్య శిబిరం మెడికోవర్ హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించగా చేర్యాల చుట్టుపక్కల మండలాలైన కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో రక్తపోటు, రక్తంలో చక్కెర, ఈసీజీ,2డీ ఎకో, గుండె వైద్య పరీక్షలు, అవసరమైన ఎండోస్కోపి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షర హాస్పిటల్ ఎండి డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మెడికోవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, పేద ప్రజలకు ఖరీదైన పరీక్షలను ఉచితంగా చేయడం వెనుక ప్రధానమైన కారణం చూడటానికి ప్రజలు ఆరోగ్యంగా కనిపిస్తున్న చూస్తుండగానే కుప్పకూలి ప్రాణాలు పోతున్న సంఘటనలు ఈ చుట్టుపక్కల ప్రాంతంలో చాలా జరుగుతున్నాయి అందుకని అనారోగ్యానికి గురికాకముందే వైద్య పరీక్షలు చేయించుకొని అవసరమైన డాక్టర్ సలహాలు తీసుకుంటే వారి ప్రాణాలను కాపాడమనే భావన కలిగితే చాలు అనే ఉద్దేశంతో నే ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని ఎలాంటి ఇబ్బందులు ఉన్న గ్రామాలలో చుట్టుపక్కల వారి మాటలు విని అశ్రద్ధ చేయడం కంటే డాక్టర్ సలహాలు తీసుకొని ప్రాణాలను కాపాడుకుంటారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికోవర్ హాస్పిటల్ డాక్టర్లు డా. లోకనాథ్(కార్డియాలజిస్ట్), డా. జోగు కిరణ్ కుమార్ (కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ & ఇంటర్వెన్షనల్ ఎండోస్కోపిస్ట్),డా. మహేష్ కుమార్ మెదు(కన్సల్టెంట్ న్యూరో సర్జన్) పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**నర్సాపూర్, జూలై 11 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ జన్మదినం సందర్భంగా శనివారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆంజనేయులు గౌడ్ ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో నిండి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్, సుధీర్ కుమార్ గౌడ్, మన్నే శ్రీనివాస్, చారి, మల్లేష్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొని ఆంజనేయులు గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటింటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మెదక్ టౌన్, జూలై 11(జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన చెక్కులను అర్హులైన 33 మంది లబ్ధిదారులకు మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు బొజ్జ పవన్, భూపతి రాజ్, బాలరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతపాలెం గ్రామంలో సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి: తహసీల్దార్ కర్ణాకర్



**కేటీదొడ్డి, జూలై 11(జనంసాక్షి):** మండలంలోని పాతపాలెం గ్రామంలో ఓటర్ల నమోదు మరియు సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అధికారులు మరింత వేగవంతం చేయాలని తహ సీల్దార్ కర్ణాకర్ ఆదేశించారు. శనివారం ఆయన గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి, బీఎల్ఓ లతో కలిసి ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కర్ణాకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వర్ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మనోహర్ రెవెన్యూ అధికారులు, బీఎల్ఓలు మరియు గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల సాకారం...



**పెబ్బేరు, జూలై 11 (జనంసాక్షి):** పేదలకు సొంతింటి కల సహకారం అయిందని గ్రామ సర్పంచ్ కావలి నికిత అన్నారు. పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన తెలుగు సుశీల,చెన్నయ్య నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి గోవింద్ నాయుడు - కల్పన దంపతులు నూతన గృహ యజమానులకు నూతన వస్త్రాలు అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పేద కుటుంబాలకు భరోసా ఇస్తుందని గోవింద నాయుడు అన్నారు. ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి నియోజకవర్గం లోని అన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల శ్రీనివాసులు కావలి గోవింద్ నాయుడు కల్పన ఉప సర్పంచ్ పెండెం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పల్లా జన్మదినం పాఠశాలకు 10వేల సామాగ్రి వితరణ



**చేర్యాల, జూలై 11 (జనంసాక్షి):** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం బిఆర్ఎస్ నాయకులు జంగిటి బిక్షపతి ఆకునూరు గ్రామ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, కంపాస్ బాక్సులు అందచేశారు.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పల్లా పుట్టినరోజుకు కేకులు, బ్యానర్లు పెట్టొద్దని, వాటికి అయ్యే ఖర్చును మంచి పనికి వినియోగించాలని పిలుపునివ్వడంతో వారి మాట ప్రకారం సుమారుగా 10 వేల రూపాయలతో పాఠశాలలోని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉన్న 30 మంది విద్యార్థులకు బ్యాగులు, కంపాస్ బాక్సులు అందచేశామని బిక్షపతి తెలిపారు. కార్యక్రమంలో తోళ్ళ సత్యం, ముచ్చాల శ్రీనివాస్, ముచ్చాల వంశీ, ముచ్చాల నర్సింహులు, తంగలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హాస్టల్ లో ఉండడం ఇష్టం లేక అర్థరాత్రి పారిపోతున్న విద్యార్థులను అదుపులోకి



**చేర్యాల, జూలై 11 (జనంసాక్షి):** శనివారం ఉదయం 4 గంటలకు చేర్యాల పోలీసు స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది రవి, వెంకటేష్ పెట్రోలింగ్ చేస్తుండగా ముస్త్యాల బస్టాండ్ ప్రాంతంలో ఇద్దరు అబ్బాయిలు తిరుగు తుండగా వారిని ఆపి ఏమి చేస్తున్నారు అనని అడగ్గా వాకింగ్‌కి వచ్చాము అని తెలిపారు. కానీ డౌట్‌తో గట్టిగ అడిగితే వారు ముస్త్యాల ప్రగతి విద్యానికేతన్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్నామని హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక పారిపోయి వచ్చాము అని తెలపడంతో వెంటనే వారిని హాస్టల్‌కి తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి వార్డెన్ కి అప్పగించినట్టు పోలీసు స్టేషన్ సిబ్బంది తెలిపారు.

# గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్యే ధ్యేయం

**- జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్ క్యాంపస్‌లో నూతన బస్సులు రెండు**
**- స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ**






చౌటకూర్, జూలై 11 (జనంసాక్షి): గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. చౌటకూర్ మండల పరిధిలోని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సుల్తాన్‌పూర్ క్యాంపస్‌లో ప్రభుత్వం మెరుగైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగా, విద్యార్థుల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు నూతనంగా సమకూర్చిన రెండు అత్యాధునిక కాలేజీ బస్సులను శనివారం మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం, క్యాంపస్‌లో విద్యార్థుల పరిశోధనలు, డిజిటల్ విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన అత్యాధునిక స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ల్యాబ్‌లోని కంప్యూటర్లు, సాఫ్ట్‌వేర్ సదుపాయాలను ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి, విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. సుల్తాన్‌పూర్ క్యాంపస్ శివారు ప్రాంతంలో ఉండటంతో విద్యార్థులు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను గమనించి, ఈ రెండు కొత్త బస్సులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సౌకర్యం వల్ల విద్యార్థులు సురక్షితంగా, సరైన సమయానికి తరగతులకు హాజరయ్యే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఈ స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కళాశాలలో కల్పించిన ఈ ఆధునిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్ డా. ఎ. దామోదరం, చీఫ్ ఇంజనీర్ డా. ఎస్. శ్రీనివాసులు, జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కళాశాల ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. సునీత రెడ్డి, యూనివర్సిటీ కళాశాల ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాథ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డా. వై. రాఘవేందర్ రావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తోషిబా సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉషకు రివార్డు అందించిన డీఎస్పీ



శివ్వంపేట, జూలై 11 (జనంసాక్షి): శివ్వంపేట పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఉష సిసిటీఎన్ఎస్ విభాగంలో రాణించి, మంచి ప్రతిభ కనబరచారు. ఈ విషయం తెలుసుకున్న తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ శనివారం శివ్వంపేట పోలీసు స్టేషన్‌కు చేరుకొని సీఐలు గంగరాజు, రంగా కృష్ణలతో కలిసి తన చేతుల మీదుగా ఉషను అభినందించి, రివార్డు అందజేశారు. అలాగే ఉషను శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి సైతం శాలువాతో ఘనంగా సత్కారించి అభినందించారు.

## మెపా సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బోయినీ శ్రీనివాస్



పుల్కల్, జూలై 11 (జనంసాక్షి): ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ (మెపా) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పుల్కల్ మండల కేంద్రానికి చెందిన బోయినీ శ్రీనివాస్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి బిడ్డల ఐక్యత, విద్యా, ఉద్యోగ సాధికారత కోసం మెపా కృషి చేస్తోందని, ముదిరాజ్ యువత పెద్ద సంఖ్యలో సంఘంలో చేరాలని పిలుపునిచ్చారు. నూతన జిల్లా అధ్యక్షుడు బోయినీ శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా ముదిరాజ్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. జాతి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ సృష్టించిన కృత్రిమ కరవు



ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయ వనరుగా మారిందని హరీష్ రావు తెలిపారు. సమీపంలోని నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వల్ల రైతులు పండించిన గెలలకు మంచి ధర లభిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏడాదికి 12 నెలల జీతాలు వస్తే, ఆయిల్ పామ్ రైతులకు ప్రతి 20 రోజులకు ఒకసారి చొప్పున ఏడాదికి దాదాపు 15 సార్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని చెప్పారు. మరింత మంది రైతులు ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని పిలుపునిచ్చారు. తిమ్మాయిపల్లి గ్రామ అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ, తమ హయాంలో గ్రామంలో కమ్యూనిటీ భవనాలు నిర్మించడం, అన్ని దేవాలయా లకు అవసరమైన సహకారం అందించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక పరిరక్షణ కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. చివరగా, రేవంత్ రెడ్డి తన పట్టుదలను వీడి వెంటనే కాళేశ్వరం మోటార్లను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించే నిర్ణయం తీసుకోవాలని, అలాంటి సద్బుద్ధిని పెద్దమ్మ తల్లి ఆయనకు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, రాగుల సారయ్య , సీనియర్ నాయకుల దువ్వల మల్లయ్య, ఎద్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు, మాజీ సర్పంచులు, మల్యాల నరసింహులు ఎలా లత– కృష్ణ, మాజీ ఎంపీటీసీ కలకుంట్ల నర్సింలు, గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి స్వామి, ఉపసర్పంచ్ కలకుంట్ల యాదగిరి, నాయకులు బెదురుతిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం వేంకటేశం



కోహెడ, జూలై 11(జనంసాక్షి): భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోహెడ మండల కేంద్రానికి చెందిన ఖమ్మం వెంకటేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు,సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అలాగే మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా నాయకులకు అలాగే కరీంనగర్ పార్లమెంట్, హుస్నాబాద్ అసెంబ్లీ పార్టీ నాయకత్వానికి అసెంబ్లీలోని రాష్ట్ర నాయకులు, మండల పార్టీ అధ్యక్షులకు నా నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశం అన్నారు. కష్టపడి పార్టీ ఎదుగుదలకు పనిచేసిన ప్రతి కార్యకర్త ను అధిష్టానం గుర్తిస్తుంద నడానికి నాకు ఇచ్చిన పదవే నిదర్శనం అని ఖమ్మం వేంకటేశం అన్నారు.

# బీజేపీ జిల్లా కార్యదర్శిగా వాసరి యాదమల్లు

**- విధేయతకు లభించిన గుర్తింపు**



నంగునూరు, జూలై 11 (జనంసాక్షి): భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా సీనియర్ బీజేపీ నాయకుడు, నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి యాదమల్లు నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావులు ఇటీవల బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లాలోని ఇతర ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో సిద్దిపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీజేపీ బలోపేతానికి పలు సూచనలు చేశారు. వారి సూచనలు, బీజేపీ జిల్లా నాయకుల అభిప్రాయాల మేరకు బీజేపీ పూర్తిస్థాయి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యవర్గంలో నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వాసరి యాదమల్లు జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి యాదమల్లు బీజేపీ అధికారంలో లేనప్పుడు కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. నంగునూరు బీజేపీ నంగునూరు మండల శాఖ అధ్యక్షునిగా పార్టీ ఉనికిని కాపాడారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా సేవలు అందించారు. తమ పార్టీలో చేరితే మంచి అవకాశాలు కల్పిస్తామని వివిధ పార్టీల నేతలు ఆహ్వానించినా తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి బీజేపీని వదిలి పెట్టలేదు. వాసర యాదమల్లు నిబద్ధతను గుర్తించిన అధిష్టానం బీజేపీ జిల్లా కార్యదర్శి పదవికి ఎంపిక చేసింది.

**బీజేపీ బలోపేతానికి కృషి : వాసరి యాదమల్లు, బీజేపీ జిల్లా కార్యదర్శి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా నియమితులైన వాసరి యాదమల్లు చెప్పారు. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ పాలనతో దేశ భద్రత సురక్షితంగా ఉంటుందని చెప్పారు. తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావు, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొప్పదండి విద్యాసాగర్, ఇందుకు సహకరించిన జిల్లా, మండల బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీజేపీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

# తూప్రాన్, మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం

**- మండల అధ్యక్షులుగా జింక మల్లేష్ ఆంజనేయులు గౌడ్**
**- పట్టణ అధ్యక్షులుగా భగవాన్ రెడ్డి**

తూప్రాన్, జూలై 11(జనంసాక్షి): డిసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీకి పనిచేయని వారిని పార్టీ అధ్యక్షులుగా నియమించారని, తాను కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీలో పనిచేసిన సీనియర్ నాయకులకు తూప్రాన్, మనోహరాబాద్, తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు వీరి ఆధ్వర్యంలో తాను కూడా నడుస్తానని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జింక మల్లేష్ తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా భగవాన్ రెడ్డి మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఆంజనేయులు గౌడ్‌లను నిర్మించినట్లు వారి ఆధ్వర్యంలో తాను నడుస్తానని అన్నారు. నియమించబడిన వారు పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకు సీనియర్ కాంగ్రెస్ నాయకులను గుర్తించి ఎంపిక చేసినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రవీందర్, విట్టల్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంతోష్ రెడ్డి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ లక్ష్మీ నర్సింలు గౌడ్ గిరిధర్ మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మనోహరాబాద్ మండలాల నాయకులు పాల్గొన్నారు.